611) ముఖారి

ప|| కలలోన నిట్లనే కాపురము నిట్లనే । నిలుపు గల్లందమో నిజమందమో ||

చ|| వొక్క నాటిప్రపంచము వొక్కనాటివలె రాదు । వొక్కనిముషమువలె నొకటి గాదు ।
పక్కన మాయమై పోవు బడిబడినే వచ్చు । నెక్కొని కల్లందమో నిజమందమో ||

చ|| పొద్దు వొడచేది గొంత పొద్దు గూకేది గొంత । చద్ది గొంత వేడి గొంత చవులు గొంత ।
వొద్దనే కాలము నుండు వుండుండి దవ్వయిపోయి । నిద్దపుగల్లందమో నిజమందమో ||

చ|| పాపపుణ్యా లంటెనంటా బాయవు సుఖదుఖాలు । పైపై ననుభవించ బరసిపోవు ।
యేపొద్దు శ్రీవేంకటేశు డెదలోనేవున్నాడు । యేపున గల్లందమో యిది నిజమందమో ||